
నామినేషన్ వేస్తున్న ఎల్‌బీనగర్ కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్


మలక్‌పేట బీఆర్‌ఎస్ అభ్యర్థి తీగల అజిత్‌రెడ్డి


మలక్‌పేట బీజేపీ అభ్యర్థి సంరెడ్డి సురేందర్‌రెడ్డి


యాకుత్‌పురా బీఆర్‌ఎస్ అభ్యర్థి సామ సుందర్‌రెడ్డి

జోరందుకున్న నామినేషన్ల పర్వం

గురువారం ఏకాదశి కావడంతో అధికంగా నిమినేషన్ల దాఖలు

జంగ్ తెలంగాణ 2023

అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమైన నామినేషన్ల పర్వం జోరందుకుంది. శుక్రవారంతో నామినేషన్ల దాఖలు గడువు ముగియనుండటం .. గురువారం మంచిరోజు అని పలువురు తమ నామినేషన్లు దాఖలు చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో 14, యాకుత్‌పురాలో 11, మలక్‌పేటలో 10 నామినేషన్లు దాఖలైనట్లు ఆయా నియోజకవర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారులు తెలిపారు.

ఎల్‌బీనగర్ నియోజకర్గంలో..

చైతన్యపురి: ఎల్‌బీనగర్ నియోజకర్గంలో గురువారం మొత్తం 14 నామినేషన్లు దాఖలైనట్టు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్.పంకజ తెలిపారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి స్వయంగా ఒక సెట్ నామినేషన్ పత్రాలు రిటర్నింగ్ అధికారికి అందజేయగా ఆయన తరఫున మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి మరో సెట్ నామినేషన్ సమర్పించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ ఒక సెట్ నామినేషన్ దాఖలు చేయగా, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఒకరు మరోసెట్ పత్రాలను ఆర్‌ఓకు అందజేశారు. అలాగే నవరంగ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా జనావత్ శ్రీరాం, ఆల్ ఇండియా ఫార్వర్డ్ పార్టీ అభ్యర్థి గిరిధర్ పోచంపల్లి, తెలంగాణ రాజ్య సమితి అభ్యర్థి రూపాణి లింగ స్వామి నామినేషన్ వేశారు. స్వతంత్ర అభ్యర్థులు సామ దేవేందర్‌రెడ్డి, జెల్లా నాగార్జున, హనుమంత్ ఖత్రావత్, రంగు షణ్ముఖ చారి, కేవీబీ వసంతరాయులు, శ్రీనివాసరావు హజారి, అభిలాష్ తల్పూరి నామినేషన్ వేశారు. ఇప్పటి వరకు మొత్తం 36 నామినేషన్ పత్రాలు వచ్చినట్లు ఆర్‌ఓ తెలిపారు.

యాకుత్‌పురాలో...

సైదాబాద్: యాకుత్‌పురా నియోజకవర్గ ఎన్నికల్లో పోటీకి గురువారం 11 మంది నామినేషన్లు వేశారు. బీఆర్‌ఎస్, ఎంబీటీ సహా ఇతర పార్టీలు, పలువురు ఇండిపెండెంట్ అభ్యర్థులు చంపాపేటలోని సైదాబాద్ తహసీల్దార్ కార్యాలయంలోని ఆర్‌ఓ కార్యాలయంలో తమ నామినేషన్ల దాఖలు చేశారు. నామినేషన్‌లు వేసిన వారిలో బీఆర్‌ఎస్ నుంచి సామ సుందర్‌రెడ్డి, ఎంబీటీ నుంచిఅమ్జదుల్లాఖాన్, ఎండీ ఉస్మాన్, మహే జబీన్, సీకే కృష్ణ, అబ్దుల్ జలీల్, సామ శ్రీనివాసరావు, వినయ్‌కుమార్, సిల్వేరు నరేష్, లయీక్‌అహ్మద్‌ఖాన్, ఎం.సైదులు ఉన్నారు.

మలక్‌పేటలో..

చాదర్‌ఘాట్: మలక్‌పేట నియోజకవర్గానికి గురువారం 10 నామినేషన్లు దాఖలయ్యాయని ఆర్‌ఓ వెంకట ఉపేందర్‌రెడ్డి తెలిపారు. బీఆర్‌ఎస్ నుంచి తీగల అజిత్‌రెడ్డి, బీజేపీ నుంచి సంరెడ్డి సురేందర్‌రెడ్డి నామినేషన్ పత్రాలు సమర్పించారు. అదే విధంగా ఎనిమిది మంది ఇండిపెండెంట్లు నామినేషన్ దాఖలు చేశారు.

మహేశ్వరంలో..
బీజేపీ అభ్యర్థి శ్రీరాములు యాదవ్

మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ గురువారం మధ్యాహ్నం మహేశ్వరం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ పత్రాలు సమర్పించారు. బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బండి సంజయ్ ఈ నామినేషన్ ప్రక్రియలో పాల్గొన్నారు. ముందుగా అందెల శ్రీరాములు యాదవ్ కర్మన్‌ఘట్ ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి, అనంతరం వేలాది మంది కార్యకర్తలతో బైక్ ర్యాలీగా బయలు దేరి వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు.


నామినేషన్ వేస్తున్న అందెల శ్రీరాములు యాదవ్

ఎల్బీనగర్‌లో కాంగ్రెస్‌దే విజయం

కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్


నామినేషన్ వేయడానికి ర్యాలీగా వెళ్తున్న మధుయాష్కీ గౌడ్

వనస్థలిపురం: ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయమని ఆ పార్టీ ఎల్‌బీనగర్ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ అన్నారు. గురువారం ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం నామినేషన్ దాఖలు చేశారు. మొదట హయత్‌నగర్‌లో తన తల్లి సులోచన ఆశీస్సులు తీసుకుని అనంతరం కొత్తపేటలోని ప్రసన్న మహంకాళి ఆలయంలో పూజలు చేశారు. ఆ తర్వాత హయత్‌నగర్ నుంచి వేల సంఖ్యలో బైకులు, కార్లతో ర్యాలీగా సరూర్‌నగర్ చేరుకొని ఎల్బీనగర్ నియోజకవర్గ ఆర్‌ఓ కార్యాలయంలో నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మధుయాష్కీ గౌడ్ మాట్లాడుతూ, గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన సుధీర్‌రెడ్డి అభివృద్ధి వంకతో పార్టీ మారి ఓటేసిన ప్రజలను మోసం చేశారన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు హస్తం గుర్తుకు ఓటువేసి ఆయనకు తగిన బుద్ధి చెప్పుతారన్నారు. కాగా, ర్యాలీలో తెలంగాణ జన సమితి (టీజేఎస్) అధ్యక్షుడు కోదండరాం, తీన్మార్ మల్లన్న పాల్గొని మధుయాష్కీ గౌడ్‌కు మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎల్‌బీనగర్ ఇన్‌చార్జి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్, జీహెచ్‌ఎంసీ ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే..

మలక్‌పేట అభ్యర్థి షేక్ అక్బర్

చాదర్‌ఘాట్: తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మలక్‌పేట కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మలక్‌పేలోని సమస్యలు పరిష్కరిస్తానన్నారు. గురువారం ఆయన ఓల్డ్‌మలక్‌పేట డివిజన్‌లోని పలుకాలనీల్లో పాదయాత్ర చేస్తూ ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు కొమిరెల్లి రాజశేఖర్‌రెడ్డి, బాబు శ్రీనివాస్, షకీల్, జాఫర్ ఇక్బాల్, చౌకి రవికుమార్, రామకృష్ణ, ఆకుల రాజు పాల్గొన్నారు.

ఎన్నికల కార్యాలయం ప్రారంభం

మూసారంబాగ్ డివిజన్‌లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని గురువారం రాత్రి మలక్‌పేట అభ్యర్థి షేక్ అక్బర్ ప్రారంభించారు. సీనియర్ నేత మండడి విజయసింహారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సుధీర్‌రెడ్డికి ఎమార్పీఎస్ టీఎస్ మద్దతు


సుధీర్‌రెడ్డిని కలిసి మద్దతు ప్రకటిస్తున్న ఎమార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మేడి పాపయ్య

నాగోలు: ఎమార్పీఎస్ టీఎస్ జాతీయ కమిటీ ఆదేశాల మేరకు ఎల్‌బీనగర్ బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మద్దతు ఇస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ జాతీయ జాతీయ అధ్యక్షుడు మేడి పాపయ్య తెలిపారు. గురువారం ఎల్‌బీనగర్ ఎమార్పీఎస్ టీఎస్ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. బీఆర్‌ఎస్ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని సమావేశంలో నాయకులు తీర్మానించారు. అనంతరం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని కలిసి ఎన్నికల్లో ఎమార్పీఎస్ టీఎస్ మద్దతు ఇస్తోందని చెప్పారు. ఈ సందర్భంగా మేడి పాపయ్య మాట్లాడుతూ, ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో మాదిగల సంక్షేమ భవనానికి ఒక వెయ్యి గజాల స్థలంలో భవన నిర్మించి ఇవ్వాలని సుధీర్‌రెడ్డిని విజ్ఞప్తి చేశామన్నారు. సమావేశంలో ఎమార్మీఎస్ టీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి జీడీ నరసింహ, జాతీయ మహిళా అధ్యక్షురాలు రుక్కమ్మ సుగుణమ్మ, రమణమ్మ, శైలజ, అంజమ్మ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి మంద జయన్న, రంగారెడ్డి జిల్లా కమిటీ నాయకులు పాల్గొన్నారు.

బీసీ గొంతుకుగా పోరాటం చేస్తా: బ్రహ్మయ్య

నాగోలు: ఎల్‌బీనగర్ నియోజకవర్గం బీసీల గొంతుకగా నిలబడి పోరాటం చేస్తానని బీసీ సంఘాల స్వతంత్ర అభ్యర్థి పెద్దవూరే బ్రహ్మయ్య అన్నారు. గురువారం ఎల్‌బీనగర్ పరిధిలోని వివిధ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభత్వం బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో బీసీల సమస్యలపై పోరాటం చేస్తానని తెలిపారు.

దైవాలకు మొక్కి.. అమ్మ ఆశీర్వాదం తీసుకొని..

- నామినేషన్ వేసిన బీఆర్‌ఎస్ అభ్యర్థి సుధీర్‌రెడ్డి


కర్మన్‌ఘాట్ ఆంజనేయ స్వామి గుడిలో వేద పండితుల ఆశీర్వాదం పొందుతున్న సుధీర్‌రెడ్డి, కమలాసుధీర్‌రెడ్డి దంపతులు


తన మాతృమూర్తి చంద్రకళ ఆశీర్వాదం పొందుతున్న సుధీర్‌రెడ్డి

చంపాపేట: ఎల్‌బీనగర్ బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి గురువారం తన నామినేషన్ సందర్భంగా సతీమణి కమలా సుధీర్‌రెడ్డితో కలిసి పలు ఆలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా దిల్‌సుఖ్‌నగర్‌లోని సాయిబాబా ఆలయంలో, అనంతరం కొత్తపేటలోని లక్ష్మీనర్సింహ స్వామివారి ఆలయంలో, కర్మన్‌ఘాట్ శ్రీధ్యానాంజినేయ స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వేదపండితుల ఆశీర్వాదం పొందారు. కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు నల్లా రఘుమారెడ్డి, శ్రీనివాసయాదవ్, ఆనంద్‌గౌడ్, చీర తిరుమలేష్, మధుసాగర్, మేక సురేందర్‌రెడ్డి, యాదగిరి, కల్యాణ్‌చక్రవర్తి, అంజిరెడ్డి తదితరులు ఉన్నారు.

హంగూ, ఆర్భాటం లేకుండా...

బీఆర్‌ఎస్ అభ్యర్థి సుధీర్‌రెడ్డి ఎలాంటి ప్రచారం, హంగూ, ఆర్భాటం లేకుండానే తన నామినేషన్ దాఖలు చేసేందుకు సరూర్‌నగర్ జీహెచ్‌ఎంసీ జోనల్ కార్యాలయానికి వచ్చారు. ముందుగా సుధీర్‌రెడ్డి సతీమణి కమలా సుధీర్‌రెడ్డితో కలిసి తన మాతృమూర్తి చంద్రకళకు పాదాభివందనం చేసి ఆమె ఆశీర్వాదం పొందారు. అనంతరం జోనల్ కార్యాలయానికి వెళ్లి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను సమర్పించారు.

రోలర్ హాకీలో కాంస్య పతక విజేత నందితకు సన్మానం


నందితను సన్మానించిన స్కూల్ ప్రిన్సిపాల్

మన్సూరాబాద్: రోలర్ హాకీ 19వ ఏషియన్ చాంపియన్ షిప్ పోటీలు ఇటీవల చైనాలో జరిగాయి. ఈ పోటీల్లో బిర్లా ఓపెన్ మైండ్ ఇనిస్టిట్యూట్ పాఠశాలలో చదువుతున్న మన్సూరాబాద్ జడ్జెస్ కాలనీకి చెందిన టంగుటూరి నందిత ఇండియా తరఫున పాల్గొని కాంస్యం పతకం సాధించింది. ఈ సందర్భంగా స్కూల్‌లో గురువారం ప్రధానోపాధ్యాయురాలు పాంచాలిదాస్ గుప్తా, స్కూల్ యాజమాన్యం సందీప్, విష్ణువర్ధన్‌లు నందితను ఘనంగా సన్మానించి అభినందించారు. కోచ్ అజయ్‌కుమార్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి చాక్లెట్ల విక్రేత అరెస్ట్



నాగోలు: గంజాయి చాక్లెట్లను సేకరించి, నిరుపేదలకు విక్రయిస్తున్న బిహార్‌కు చెందిన వ్యక్తిని ఎల్‌బీనగర్ ఎస్‌ఓటీ పోలీసులు, నాగోలు పోలీసులు అరెస్టు చేసిన 350 గ్రాముల గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. నాగోలు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..బిహార్‌కు చెందిన దీపక్‌కుమార్ వర్మ నాగోలు పరిధిలోని వివిధ ప్రాంతంలో గంజాయి చాక్లెట్లను సేకరించి, నిరుపేదలకు విక్రయిస్తున్నాడు. సమాచారం అందుకున్న ఎల్‌బీనగర్ ఎస్‌ఓటీ పోలీసులు, నాగోలు పోలీసులు బుధవారం రాత్రి నాగోలు ప్రాంతంలో దీపక్‌కుమార్ చాక్లెట్లను విక్రయిస్తుండగా అరెస్టు చేశారు. ఈ మేరకు అతని వద్ద నుంచి 350 గ్రాములు గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకొని గురువారం రిమాండ్‌కు తరలించారు.

కార్యకర్తలే నా సైన్యం

ఎల్బీనగర్ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి


భవానీనగర్‌లో ప్రచారం చేస్తున్న సామ రంగారెడ్డి, కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

మన్సూరాబాద్: శ్రమించే కార్యకర్తలే తన సైన్యమని, ఎల్‌బీనగర్‌లో కాషాయ జెండా ఎగురవేద్దామని ఎల్‌బీనగర్ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి పిలుపునిచ్చారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధి భవానీనగర్, ఆదిత్యానగర్, వినాయక్ నగర్, ఓల్డ్‌విలేజ్, బెతస్దాకాలనీలో కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డితో కలిసి గురువారం ప్రచారం నిర్వహించి ఓటును అభ్యర్థించారు. నాయకులు కళ్లెం రవీందర్‌రెడ్డి, నాంపల్లి రామేశ్వర్, ముత్యంరెడ్డి, ఎంజాల జగన్, గోపియాదవ్, గంగదాసు కృష్ణారెడ్డి, గోషిక రాము, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

బీఎన్‌రెడ్డినగర్‌లో...

బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డితో కలిసి సామ రంగారెడ్డి బీఎన్‌రెడ్డినగర్‌లోని పలు కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాయకులు వన్‌పల్లి శ్రీనివాస్‌రెడ్డి, నవకిషోర్ రెడ్డి, కృష్ణవర్ధన్‌రావు, రఘురామ్‌నేత, శంకరయ్యగౌడ్, ఆదిలక్ష్మి, భ్రమరాంబ, సంతోషి, సంధ్య, సుధా, దేవిక, ప్రసన్న, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

నాగోలులో...

నాగోలు కార్పొరేటర్ చింతల అరుణ సురేంద్రనాథ్ యాదవ్ నాగోలు డివిజన్ బండ్లగూడలోని కృషినగర్ కాలనీలో బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాయకులు కేసిరెడ్డి పద్మారెడ్డి, సరస్వతి, సిద్దల ఐలయ్య, మైనం రాజేశ్వర్, చంద్రశేఖర్‌రావు, నరేందర్‌రెడ్డి, అనిత, కవిత, సంతోష్, గౌరి తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ పదవి ఔన్నత్యాన్ని పెంపొందిస్తా

త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి



ఇంద్రసేనారెడ్డికి ఆత్మీయ పౌర సన్మానం చేస్తున్న రెడ్డి జాగృతి నేతలు పిట్ట శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణారెడ్డి

మన్సూరాబాద్: రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతగా పనిచేసి గవర్నర్ పదవి ఔన్నత్యాన్ని మరింత పెంపొందిస్తానని త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డి అన్నారు. రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు పిట్ట శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రాత్రి మన్సూరాబాద్ ఎంఈ రెడ్డి గార్డెన్స్‌లో గవర్నర్ ఇంద్రసేనా రెడ్డికి ఆత్మీయ పౌర సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎల్‌బీనగర్ ప్రాంత వాసులు అభిమానం, మన్ననలు మరచిపోలేనివని, ఈ ప్రాంతం నాకు ఎన్నో పాఠాలను నేర్పిందన్నారు. ఎల్‌బీనగర్ ప్రజలు నా ఎదుగుదలకు ఇచ్చిన ప్రోత్సాహాన్ని ఎప్పటికీ మర్చిపోలేనని అన్నారు. త్రిపుర రాష్ట్రంలోని మారుమూల గ్రామాల్లోని అట్టడుగు వర్గాలకు విద్య, వైద్యం అందించేందుకు మరింత కృషి చేస్తానని తెలిపారు. ఈశాన్య ప్రాంతాల సంస్కృతికి ఇతర ప్రాంతాలకు, ఇతర ప్రాంతాల సంస్కృతికి ఈశాన్య రాష్ట్రాలకు పరిచయం చేస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, కళ్లెం నవజీవన్‌రెడ్డి, రెడ్డి జాగృతి ఎల్‌బీనగర్ అధ్యక్షుడు గంగదాసు కృష్ణారెడ్డి, రెడ్డి సంఘాల నేతలు రాధకృష్ణారెడ్డి, హనుమంతరెడ్డి, నూకల పద్మారెడ్డి, నందికొండ గీతారెడ్డి, కవితారెడ్డి, వసంతరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటేయండి

మహేశ్వరం బీఆర్‌ఎస్ అభ్యర్థి మంత్రి సబితారెడ్డి


జిల్లెలగూడలో ప్రచారం చేస్తున్న మంత్రి సబితారెడ్డి

మీర్‌పేట: ఐదేళ్లలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, మరోసారి ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఓటర్లను కోరారు. గురువారం మీర్‌పేట కార్పొరేషన్ పరిధి జిల్లెలగూడ పాత గ్రామంలో బీఆర్‌ఎస్ శ్రేణులతో కలిసి ఇంటింటికి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి సహకరించాలని కోరారు. మేయర్ ఎం.దుర్గ, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, స్థానిక నాయకులు అర్కల భూపాల్‌రెడ్డి, బొక్క రాజేందర్‌రెడ్డి, బైగళ్ల బాలమణి, అర్కల కామేష్‌రెడ్డి, యాదగిరి ముదిరాజ్, బండి మీనా, గడ్డమీది లక్ష్మణ్, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

వనస్థలిపురం: సరూర్‌నగర్/ వనస్థలిపురం రైతుబజార్లలో కూరగాయల ధరలు... (కిలో... రూపాయల్లో) టమాటా 19, వంకాయ 13, బెండ 28, పచ్చిమిర్చి 35, కాకర 20, బీర 23, క్యాబేజీ 11, ఫ్రెంచిబీన్స్ 55, క్యారెట్ 27, దొండ 13, చిక్కుడు 28–55, గోకర 23, బీట్‌రూట్ 25, క్యాప్సికం 28, ఆలు 21, దోస 13, సొర 7, పొట్ల 11, ఉల్లిగడ్డ 35, చామగడ్డ 37. శుక్రవారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే ఈ ధరలు అమలులో ఉంటాయి.

నిబంధనల ఉల్లంఘన.. పలువురు అభ్యర్థులపై కేసులు

మలక్‌పేట: ఎన్నికల నిబంధనలు ఉల్లఘించిన పలువురికి గురువారం 41 (ఏ) సీఆర్‌పీసీ కింద నోటీసులు అందజేశామని మలక్‌పేట ఇన్‌స్పెక్టర్ గుంజె శ్రీనివాస్ తెలిపారు. ఇన్‌స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం.. మలక్‌పేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షేక్ అక్బర్, పార్టీ నాయకులతో కలిసి ఈనెల 6న మూసారంబాగ్ డివిజన్ ఇందిరానగర్, బడాబజార్ ప్రాంతంలో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎంఐఎం పార్టీకి చెందిన ఫహద్, ఆయన అనుచరులు షేక్ అక్బర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రచారం చేస్తే తీవ్రపరిణామాలు ఉంటాయని వారు బెదిరించారని ఈ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్. శ్రీనివాస్‌గౌడ్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

- ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రచారంలో పంచే కరపత్రాలపై ఫోన్ నం. మొత్తం ప్రతుల సంఖ్య తప్పనిసరిగా ముద్రించాలి. అలా చేయకపోతే ఎన్నికల నిబంధనల ఉల్లంఘన కిందికి వస్తుంది. కాంగ్రెస్, బీజేపీ పార్టీ కార్యకర్తలు ఫోన్ నంబర్, మొత్తం సంఖ్య లేని కరపత్రాలను పంపిణీ చేస్తున్నారు. వీడియో సర్వైలెన్స్ టీమ్ (వీఎస్‌టీ) ఫిర్యాదు మేరకు కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్, బీజేపీ అభ్యర్థి సంరెడ్డి సురేందర్‌రెడ్డిలపై కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

బీజేపీ అభ్యర్థిపై కేసు నమోదు..

గురువారం నామినేషన్ వేయడానికి వీకే డాగేనగర్ నుంచి ర్యాలీగా బయలు దేరిన బీజేపీ అభ్యర్థి సంరెడ్డి సురేందర్‌రెడ్డి దిల్‌సుఖ్‌నగర్ కమలా ఆసుపత్రి వద్ద ప్రధాన రహదారిపై తన వాహనాన్ని 10 నిమిషాలు నిలపడంతో ట్రాఫిక్ జామ్ అయ్యిందని ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. దీంతో సాధారణ ప్రజలకు అసౌకర్యం కలిగిందని, అలాగే, ర్యాలీలో అనుమతి లేని డీజే ఏర్పాటుతో పాటు డ్రోన్ కెమెరా ఉపయోగించారని ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశామని ఇన్‌స్పెక్టర్ చెప్పారు.

కేసీఆర్ మాటలు నమ్మొద్దు

మహేశ్వరం కాంగ్రెస్ అభ్యర్థి కేఎల్‌ఆర్


సమావేశంలో మాట్లాడుతున్న కేఎల్‌ఆర్

పహాడీషరీఫ్: ముఖ్యమంత్రి కేసీఆర్ మాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కేఎల్‌ఆర్) హెచ్చరించారు. జల్‌పల్లి మున్సిపాలిటీలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో కేసీఆర్ ఇచ్చిన హామీలను విస్మరించారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి, రవికుమార్, తస్వీర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ గూటికి అరవింద్‌కుమార్

హుడాకాంప్లెక్స్: కాంగ్రెస్ పార్టీలోనే భావ స్వేచ్ఛ ఉంటుందని మహేశ్వరం నియోజకవర్గ అభ్యర్థి కిచ్చెనగారి లక్ష్మారెడ్డి అన్నారు. సరూర్‌నగర్ డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఆకుల అరవింద్ కుమార్, శ్యామల శైలజారెడ్డి, లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకున్నారు. పార్టీలో చేరిన అనంతరం అరవింద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు ఒక అవకాశం ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థించారు. కేఎల్‌ఆర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి కృషి చేస్తామని ప్రకటించారు.